మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

అనుదినం... జనస్వరం

ఎలక్షన్‌వార్ 2023

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8 పేజీలు | గురువారం 26 అక్టోబర్ 2023 | www.navatelangana.com



నెరవేరని..

ఇళ్ల స్థలాల సమస్య



పబ్లిక్ ఎజెండా

- ఉమ్మడి మెదక్‌లో సెంటు జాగ ఇవ్వని వైనం
- వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలు
- మెదక్‌లో పేదల గుడిసెలు నేలమట్టం
- సదాశివపేట, సంగారెడ్డి, కందిలో గుడిసెలేసిన పేదలు
- సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ భూ దందా
- ఎన్నికల మేనిఫెస్టోలో ఇళ్ల స్థలాల ప్రస్తావనేదీ?
- పేదల పక్షాన పోరాడిన సీపీఐ(ఎం)

ఎన్నికలొచ్చేసరికి పేదలు గుర్తుకొస్తారు. ఆ పేదల ఓట్ల కోసం సంక్షేమ పథకాల పేరిట వరాలు గుప్పిస్తాను. అభివృద్ధి జపం చేస్తారు. ఐదేళ్ల పాలనలో భూతల స్వర్గాన్ని సృష్టిస్తామని అనేకమైన భ్రమలు కల్పిస్తారు. వాటన్నిటినీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని ఓటర్లను భ్రమలకు గురిచేస్తారు. ఇది ప్రతి ఐదేళ్లకోసారి జరుగుతున్న పాలక పార్టీల పంక్తు రాజకీయ ఎన్నికల తంతు. ప్రజాకర్షక పథకాల పేరిట పదవులు పొందుతున్న పాలకులు ప్రజల జీవన ప్రమాణాలను పెంచే మౌలిక మార్పులకు శ్రీకారం చూడట్లేదు. పైపై గోడమెత్తుల పథకాల పేరిట అధికారాన్ని చలాయిస్తున్నారు. పాలకులు అనుసరించే ద్వంద్వ విధానాల వల్ల సంపన్నులు మరింత సంపన్నులుగా... పేదలు మరింత పేదలుగా మారుతున్న పరిస్థితి కల్లెదుట కనిపిస్తున్న కాదనలేని సత్యం. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో అపస్మృతంగా ఉన్న ప్రజా సమస్యలపై 'పబ్లిక్ ఎజెండా' అంశాలపై ప్రత్యేక కథనం..!

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి మెదక్ సిద్దిపేట మూడు జిల్లాలకు రాష్ట్రంలో ప్రత్యేకత ఉన్నది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి పాలిస్తున్న కే చంద్రశేఖర రావు తో పాటు ఓటమిరుగని అనుభవజ్ఞులైన ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఈ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుత శాసనసభలో బీజేపీ, కాంగ్రెస్ నుండి కూడా ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కీలకమైన, పేరున్న నాయకత్వానికి కదవలేనప్పటికీ ఈ మూడు జిల్లాల్లో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, విద్యార్థి, యువజనుల సమస్యలు పరిష్కారించడం లో వైఫల్యాలు కొనసాగుతూ వచ్చాయి. ముఖ్యంగా పేదలకు సంబంధించిన ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పదేళు _గా పరిష్కారానికి నచ్చలేదు. నిలువ నీడలేని

2లో...

ఎరువు బస్తాల కోసం

నాడు లైన్లో

- నేడు అందరికీ ఎరువులు ఇస్తున్నాం
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ కంది

'కాంగ్రెస్ పాలనలో ఎరువు బస్తాల కోసం నాడు లైన్లో చెప్పులు పెట్టాల్సి వచ్చేంది. నేటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందరు రైతులకు ఎరువులు ఇస్తున్నాం. తిరిగి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది' అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అన్నారు. మండలంలోని యెద్దు మైలారం(ఓడిఎఫ్) గ్రామానికి

2లో...



సునీతకు బీఫామ్

- మదన్‌రెడ్డికి ఎంపీ టికెట్ హామీ
- సీఎం కేసీఆర్ సమక్షంలో కోర్ కమిటీ సర్దుబాటు
- నర్సాపూర్లో సునీతమ్మ మదన్‌రెడ్డి ఐక్యతా రాగం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నర్సాపూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ సునీత లక్ష్మారెడ్డికే దక్కింది. ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సమక్షంలో సునీత లక్ష్మారెడ్డికి పార్టీ బీఫామ్ అందజేశారు. బుధవారం పార్టీ కోర్ కమిటీ సమావేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల్లో సునీతా లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందున వచ్చే

2లో...



సిద్దిపేట ఆదర్శం



- తొలి, మలిదశ ఉద్యమం సిద్దిపేట నుండే
- రాష్ట్రంలో సిద్దిపేట అభివృద్ధిలో ప్రథమం
- మహా యోధులను అందించిన సిద్దిపేట గడ్డ

నవ తెలంగాణ - సిద్దిపేట

రాజకీయాలలో, అభివృద్ధిలో సిద్దిపేట నియోజకవర్గం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నది. నాటి నుండి నేటి వరకు రాష్ట్ర రాజకీయాలలో ఈ ప్రాంత నాయకులే కీలక పాత్ర వహిస్తున్నారు. దేశంలో మొదటిసారి ఎన్నికలు జరిగినప్పటి నుంచి సిద్దిపేట నియోజకవర్గం ఏర్పడి ఇప్పటివరకు జనరల్ స్థానంగానే కొనసాగుతున్నది. తొలి, మలిదశ ఉద్యమం ఈ ప్రాంతం నుంచి... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతం అన్యాయానికి గురి అవుతుందని 1969 నుండి తొలిసారిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొంతమంది నాయకులు ఉద్యమానికి నాంది పలికారు. వారిలో ఒకరు మదన్మోహన్ ఈ ప్రాంతానికి చెందిన వాడే. ఇతను 4 సార్లు సిద్దిపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. మలి దశ ఉద్యమానికి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక వ్యక్తిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఇతను కూడా ఆరుసార్లు సిద్దిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిద్దిపేట గడ్డకు ఒక ప్రత్యేకత ఉన్నది. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రస్తుతం ఐదు మండలాలు ఉన్నాయి. సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాలు సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్నాయి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా అయిన తర్వాతనే సిద్దిపేటలో జిల్లాగా ఏర్పాటు చేసి, సిద్దిపేట

2లో...

నెరవేరని ఇళ్ల స్థలాల సమస్య

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదలకు సెంటు జాగ ఇవ్వడం కోసం అదిగో ఇదిగో అంటూ పదేళ్లపాటు ఊరడించారు తప్ప ఏ ఒక్క నిరుపేదకు ఇల్లు కట్టుకోవడానికి జాగా ఇవ్వలేదు. ఇళ్ల స్థలాల సమస్యతో పేదలు రోడెక్కని రోజంటూ లేదు. ఖాళీగా పడావుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి అక్కడ గుడిసెలు, ఇల్లు కట్టుకుని పేదలు తలదాచుకుంటుంటే అధికార యంత్రాంగం పాలకుల మెప్పుకోసం రాక్షసనందంతో బుల్డోజర్లను పెట్టి తొక్కించి గుడిసెలను నేలపాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాలో జరిగిన ఇళ్ల స్థలాల పోరాటాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం తప్ప పేదల పక్షాన మేమున్నామంటూ ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి ఇష్టపడలేదు. చాలీచాలని ఆదాయాలతో ఆస్తీ పాస్తులు లేని పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐఎం పోరాడి పేదల పక్షాన నిలిచింది. ఆ పోరాటాల ఫలితంగా గత పాలకులు పట్టాలు ఇచ్చినప్పటికీ పొజిషన్ చూపులేదు. పొజిషన్లో ఉన్న వాళ్లకు ఈ ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదు. దీంతో ఇళ్ల సమస్య అనేది పదేళ్లుగా నానుతూ వస్తున్న పేదల ప్రధాన సమస్యగా మన ముందున్నది. అందుకే "పబ్లిక్ ఏజెండా" గా పేదల ఇళ్ల స్థలాల సమస్యపై "నవతెలంగాణ" ఈ రోజు చర్చించబోతుంది.

ఇంటి జాగా కోసం ఏళ్ల తరబడిగా పోరాటం

నిలువ నీడలేని నిరుపేదలు ఇంటి జాగా ఇవ్వాలని ఏళ్ల తరబడిగా పోరాడుతూ వస్తున్నారు ఉమ్మడి రాష్ట్రంలో పేదల పోరాట ఫలితంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక చోట్ల అప్పటి ప్రభుత్వం ఇట్టి స్థలాలకు కొట్టాలిచ్చింది ఉద్యమ ఆందోళన నేపథ్యంలో ఆ స్థలాల్లో పొజిషన్ చూపడం వదిలేసింది ఇల్లు నీలి పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని మొదటి ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ఆమీన్ నెరవేర్చడంలో విఫలమైంది 2018 ఎన్నికల్లో సైతం డబల్ బెడ్ రూమ్ నిర్మించడంతోపాటు ఇళ్ల స్థలాలను కూడా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది కూడా నెరవేర్చడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది అక్కడక్కడ డబుల్ బెడ్ రూములు కట్టడం తప్ప ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏ ఒక్క నిరుపేదకు కూడా సెంటు జాగాను పంపిణీ చేసింది లేదు దీంతో నిరుపేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిలో గుడిసెలు వేసుకున్నారు తాత్కాలిక నిర్మాణం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు 15 నుంచి 20 ఏళ్ల క్రితం ఉపాధి కోసం పట్టణాలకు వలస వచ్చిన పేదలకు ఇంటి అద్దాలు జీవన్మరణ సమస్యగా మారాయి రోజువారి కష్టానికి వచ్చే ఆదాయం పెరుగుతున్న ధరలకే సరిపోవటంతో ఇంటి అద్దెలు కట్టలేని పరిస్థితిలో వేలాది నిరుపేద కుటుంబాలు ఉన్నాయి సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట పటాన్చెరువు ఐడి బొల్లారం కంది సంగారెడ్డి ఆత్మరా నారాయణఖేడ్ ఆందోల్ జహీరాబాద్ మెదక్ జిల్లాలో మెదక్ నర్సాపూర్ తూప్రాన్ రామాయంపేట సిద్దిపేట జిల్లాలో చేర్యాల సిద్దిపేట కొమురవెల్లి గజ్వేల్ జగదేవ్పూర్ ఇలా అనేక పట్టణాలలో పొడవుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించిన పేదలు వాటిల్లో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకున్నారు అక్కడే జీవనం సాగిస్తూ పొట్ట పోసుకుంటున్నారు మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని హమాలీ కాలని 248/1 సర్వే నెంబర్లో గల మూఢకాల ప్రభుత్వ స్థలంలో 53 మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు మెదక్ నగర్ నడిబొడ్డున ఉన్న స్థలంలో పేదలు నివాసం ఉండడం ఇష్టం లేని అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమిపై కన్నేసి పేదలను అక్కడ నుంచి గెంటి ఎందుకు కొనుకున్నారు రెండుసార్లు మున్సిపల్ రెవిన్యూ పోలీస్ అధికారులు పేదలేసుకున్న గుడిసెల్ని ఇండ్లలో నేలమట్టం చేశారు మూడోసారి ప్రైవేటు వ్యక్తులు ఆ భూమిని కబ్జా చేయడం కోసం అడ్డంగా ఉన్న పేదలకు అర్ధరాత్రి పూలు చేశారు అయినప్పటికీ అప్పులు చేసి మేదలు పేదలు మళ్లీ ఆ స్థలంలో గుడిసెలు వేసుకొని ఉంటున్న సమయంలో మున్సిపల్ కమిషనర్ పోలీస్ అధికారులతో వచ్చి ఇటీవల కాలంలో దాష్టికాని ప్రదర్శించారు ప్రభుత్వ భూమి అయినందున పేదలకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేయగా రెవిన్యూ అధికారులు ఆ భూమి భూమి ఎవరిది అనేది తేల్చడం కోసం సర్వే చేశారు. ఆ తర్వాత మాట మార్చి మున్సిపల్ పరిధిలోని లేఅవుట్ పార్కు సంబంధించిన భూమిగా చెప్పడంతో మున్సిపల్ అధికారులు పేదల గుడిసెలను కూల్చివేశారు ప్రాణాలు పోయినా సరే మా గుడిసెలను కూల్చనివం అంటూ అడ్డంగా పోయిన పేదలపై గుండెల్లో జెసిబిలను పెట్టి బెదిరించారు కట్టుకున్న నేలమట్టం చేసి కన్నీటి పాలు చేశారు ఇంతటి ఘోరం తగదు అంటూ అడ్డుకోబోయిన పేదలపై పోలీసులు దౌర్జన్యం చేయడం జెసిబి లతో గెంటి వేయడంతో గుడిశవాసులు సొమ్మసిల్లి పడిపోయారు. పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు. అయినప్పటికీ కనికరము లేని అధికార యంత్రాంగం గుడిసెలను నీలమట్టం చేసి రాక్షసత్వాన్ని ప్రదర్శించారు. అక్కడే కాదు సంగారెడ్డి జిల్లాలో కంది మండల కేంద్రంలో 615 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పేదలకు ఇళ్లస్థలాల కోసం కేటాయించాలని పోరాటం చేశారు అంతా ఆ స్థలంలో గుడిసెలు వేసుకొని ఉంటున్నారు గజం లక్షల విలువ చేస్తున్న స్థలం కావడంతో పేదలు అక్కడ ఉండడం ఇష్టం లేని ప్రజా ప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమిని కబ్జా చేయాలని కన్నేశారు కొంచెం కొంచెంగా ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్న రెవిన్యూ పోలీస్ అంతరంగం పట్టించుకోలేదు కానీ వెంటనే కదలిన అధికార యంత్రం గుడిసెల్ని కూల్చివేసి పేదలను భయభ్రాంతులకు గురి చేశారు కట్టుకున్న కట్టుకున్న గూడును చెల్లాచెతరం చేసి రోడ్డున పడేశారు పేదలపై జరుగుతున్న దాడుల్ని ఆపాలని ప్రజాసంఘాల నాయకులు ఇళ్ల స్థలాల పోరాటం కోసం రంగంలోకి దిగారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎమ్మార్వో ఆఫీస్ వరకు పాదయాత్రలు చేసి ధర్నా నిర్వహించారు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. సదాశివపేట మున్సిపల్ కేంద్రంలో ఉమ్మడి రాష్ట్రంలో ఐదు వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తూ పట్టాలు అందజేశారు ఆ తర్వాత ఆ పేదలకు పొజిషన్ చూపకుండా వదిలేశారు అప్పుడు పట్టాలు పొందిన పేదలతో పాటు ఇల్లు లేని పేదలంతా కలిసి గుడిసెలు వేసుకొని పోరాటం సాగిస్తున్నారు గుడిసెల్ని నేలపాలు చేసినప్పటికీ పేదలు ఇళ్ల స్థలాల కోసం పోరాడుతూనే ఉన్నారు పట్టాలు ఉన్నవారికి పొజిషన్ చూపాలని పట్టాలు లేని వారికి కొత్తగా పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు రాష్ట్ర రోకలు ఆందోళన చేపట్టారు సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సైతం ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలను పొజిషన్ చూపాలని ఆత్మకూర్ నుంచి సదాశివపేట ఎమ్మార్వో కార్యాలయం వరకు పేదలు పాదయాత్ర నిర్వహించారు. ఆందోల్ నారాయణఖేడ్ జయరాబాద్ ఆతూర్ర నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ గజ్వేల్ కొమురవెల్లి చేర్యాల సిద్ధిపేట మద్దూరు వంటి ప్రాంతాల్లో ఇళ్లస్థలాల కోసం పోరాటం జరిగాయి పేదలు గుడిసెలు వేసుకొని సంవత్సరాల కొద్దిగా పోరాడుతూ వస్తున్నారు వేసిన గుడిసెలను కూల్చడం తప్ప నీడలేని పేదలకు సెంటు భూమి ఇవ్వడానికి ప్రభుత్వానికి గాని రెవిన్ అధికారులకు గాని మనసు రాలేదు.

పేదల పై ఉక్కుపాదం

పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని గత రెండు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం పదేళ్లు పూర్తయిన ఏ ఒక్క పేదకు కూడా ఇంటి స్థలాలు పంపిణీ చేయలేదు. అక్కడక్కడ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సైతం అర్హులైన పేదలకు కాకుండా లక్కీ డ్రా పేరుతో అనుయాయులకు మాత్రమే అప్పజెప్పింది. నిలువ నీడ లేక ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలపై ప్రభుత్వం ఉక్క పాదం మోపింది. రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ యంత్రాంగం పేదల గుడిసెల్ని నేలమట్టం చేస్తూ పేదలపై దాష్టకాని ప్రదర్శించింది. మెదక్ లో జెసిబి లతో ఇళ్లను కూల్చి అడ్డొచ్చిన పేదలపై తొక్కిస్తామని బెదిరించారు పోలీసుల తోపులాట జెసిబి లతో గెంటివేతతో పలువురు మహిళలు సమస్యలు పడిపోయారు ఇల్లు కట్టుకొని నివసిస్తున్న పేదల ఇల్లు కూల్చడంతో బట్టలు, వంట పాత్రలు, నిత్యవసర సరుకులను నేల పాలయ్యాయి. కందిలోను పేదలకు కూల్చారు ఒకటికి మూడుసార్లు గుడిసెల్ని కూల్చితూ ఇళ్ల స్థలాలు కావాలని కొట్లాడుతున్న వాళ్లపై దౌర్జన్యం కొనసాగించారు. సంగారెడ్డి సదాశివపేట ఇతర ఇతర ప్రాంతాల్లో సైతం రాత్రి వేళల్లో గూర్చిన పేదలను భయభ్రాంతులకు గురి చేశారు కేసులు పెడతామని నాయకత్వాన్ని ఇళ్లస్థలాల పోరాటంలో పాల్గొన్న మహిళలను సైతం బెదిరింపుల గురి చేస్తూ పోరాటాన్ని అందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నించింది.

రియల్ దందాకు అనుకున్న ప్రభుత్వం

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరితే స్థలాలు ఎక్కడున్నాయని దాటవేసిన ప్రభుత్వం నేరుగా రియల్ ఎస్టేట్ దందాకు దిగింది సిద్దిపేట జిల్లాలో మిట్టపల్లి లో ప్రభుత్వ భూమిలో వెంచర్ వేసింది గజం ఎనిమిది వేలు చొప్పున ప్లాట్లు అమ్మకానికి పూనుకుంది రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుందని జగమెరిగిన సత్యం కానీ ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ గ్రంధా చేయడంతో పేదలకు ఇళ్ల స్థలాలు వస్తాయని నమ్మకం సన్నగిల్లిపోయింది పేదలకు 70 గజాల ఇంటి స్థలం ఇవ్వాలంటే భూములు ఎక్కడ అని ప్రశ్నించే ప్రభుత్వానికి కంపనీలు రియల్ ఎస్టేట్ సంస్థలు రాజకీయ నాయకులు వివిధ సంస్థలకు ఎకరాల కొద్ది భూములు కేటాయిస్తున్నారని కేటాయించడానికి మాత్రం ప్రభుత్వ స్థలాల కొరత కల్పించట్లేదు సంగారెడ్డి సిద్దిపేట మెదక్ జిల్లాలో విస్తరిస్తున్న పారిశ్రామిక అభివృద్ధితో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వలస కార్మికుల వచ్చి పారిశ్రామిక ప్రాంతాల్లో సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. పరిశ్రమలకు భూములు కేటాయిస్తున్న ప్రభుత్వం అందులో ఉత్పత్తి కోసం శ్రమ పడుతున్న కార్మికులకు ఇళ్లస్థలాల కోసం మాత్రం భూములు లేవని సాకులు చెబుతుంది పటాన్చెరువు సంగారెడ్డి జహీరాబాద్ సదాశివపేట కొండాపూర్ ఆతూర్ర గజ్వేల్ తూప్రాన్ నర్సాపూర్ మెదక్ రామయంపేట్ సిద్దిపేట వండి ప్రాంతాల్లో వలస కార్మికులు తేలికంగా ఉన్నారు.

ఇంటి జాలిచ్చే వరకు పోరాటం

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు. ప్రభుత్వానికి పేదల ఓట్లు కావాలి. కానీ..! వాళ్లకు ఇళ్ల స్థలాలివ్వడం కోసం మాత్రం భూమి ఉండదు. ప్రభుత్వ భూములు కబ్జాల గురవుతున్న పట్టించుకోని ప్రభుత్వం పేదలు గుడిసెలు వేసుకున్న వెంటనే కూల్చివేయాలని ఆర్డర్ ఇస్తుంది వందల ఎకరాల భూములు అన్ని ప్రాంతం అవుతున్న చర్యలు తీసుకోవడం లేదు సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లాలో పదవేలుగా ఇళ్ల స్థలాల కోసం వేలాది మంది పోరాటం సాగిస్తున్నారు వాళ్ళందరికీ ఎర్రజెండా అండగా ఉంటూ ఉద్యమం చేస్తుంది ప్రభుత్వం ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించడం వల్ల మాత్రం పంతానికి పోయి పేదలకు అన్యాయం చేస్తూ వచ్చింది. ఎన్నికల మేనిఫెస్టోలో సైతం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేక పోతుంది. ప్రతిపక్ష పార్టీలు సైతం పేదల ఇండస్ట్రాల సమస్యపై స్పష్టమైన హామీ ఇవ్వాలే ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉంది. ఇళ్ల స్థలాలు ఇస్తామని భరోసా కల్పించడంలో పాలక పార్టీలన్నీ విఫలమవుతున్నాయి. ఏ కాలంలో ఇళ్లస్థలాల పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.

– జయరాజు, సీపీఐఎం జిల్లా కార్యదర్శి

సునీతకు బీఫామ్

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మదన్ రెడ్డికి అవకాశం కల్పిస్తూ పార్టీ కోర్ కమిటీ ప్రతిపాదించింది. ఈ నిర్ణయాన్ని కేసీఆర్ సైతం ఆమోదించి కోర్ కమిటీ చేసిన ప్రతిపాదనలను అభినందించారు. దీంతో నర్సాపూర్ బీఆర్ఎస్లో ఉన్న అసమ్మతి కాస్త తగ్గుముఖం పట్టినట్టు అయింది. బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ప్రకటిస్తుండటంతో పాటు అందరికీ బీఫామ్ అందజేశారు. దీంతో సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఊరురా జోరుగా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. నర్సాపూర్ టికెట్ విషయంలో మాత్రం ఎవరికి ఇవ్వాలనేది తేలక పోవడంతో ఇంతవరకు బీఆర్ఎఫ్ అభ్యర్థిగా ఎవరు ప్రజల్లోకి వెళ్లలేదు. మొదటి నుంచి సునీతా లక్ష్మారెడ్డికే పార్టీ టికెట్ వస్తుందనే ప్రచారం జరిగింది. ఆ సమాచారంతోనే సిటింగ్ ఎమ్మెల్యే మదన్రెడ్డి అలకబూనారు. ఆయన అనుచరులు తీవ్రస్థాయిలో రోడ్డెక్కి మదన్ రెడ్డికి టికెట్ ఇవ్వాలంటూ పట్టుపెట్టారు. సెల్ టవర్లకి ఆత్మహత్యా యత్నం కూడా చేశారు. మంత్రి హరీష్రావు ఇంటి వద్ద ఆందోళనకు దిగారు. ఇన్ని రోజుల సంప్రదింపుల తర్వాత మదన్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కు ప్రత్యామ్నాయంగా ఎంపీ టికెట్ కన్ఫామ్ చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకోవడంతో నరసాపూర్ బీఆర్ఎస్ అసమ్మతి వివాదం సర్దుకున్నట్లేనని భావించాలని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

నర్సాపూర్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న సునీతా లక్ష్మారెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఐక్యతా రాగం వినిపించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో కాస్త హర్షం వ్యక్తం అవుతుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తనకు టికెట్ రాకపోవడంతో 40 రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. అనేక సందర్భాల్లో మంత్రి హరీష్ రావును కలిసి తన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తో పాటు మంత్రి కేటీఆర్, కెసిఆర్ సతీమణితో కూడా మదన్ రెడ్డి చర్చలు జరిపారు. ఎంత ప్రయత్నించినా ఎమ్మెల్యే టికెట్ సునితమ్మకే కన్ఫామ్ చేయడంతో ఒక సందర్భంలో అసహనానికి గురయ్యారు. మదన్ రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగింది. కాంగ్రెస్కు అవకాశం ఇవ్వకూడదనే అభిప్రాయంతో మంత్రి హరీష్రావు, కేటీఆర్, కేసీఆర్ జోక్యం చేసుకొని మదన్ రెడ్డికి సర్దిచెప్పి బీఆర్ఎస్లోనే కొనసాగాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఇచ్చి సముచితమైన గౌరవాన్ని పార్టీ ఇస్తుందని హామీ ఇచ్చారు. సునీతాలక్ష్మారెడ్డికి బీఫామ్ వచ్చినందున మదన్ రెడ్డితో కలిసి ప్రచారం చేసే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

ఎరువు బస్తాల కోసం నాడు లైన్లో

(మొదటి పేజీ తరువాయి)

చెందిన బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్లా శివ కుమార్, యువకులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు 200 మంది బుధవారం మంత్రి మంత్రి హరీశ్రావు, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. చెర్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్రావు మాట్లాడుతూ 'రేవంత్ రెడ్డి అంటడు రైతులకు 3 గంటలు కరెంట్ సలు ఎందుకు.. 24 గంటలు అంటడు. రైతుకు కరెంటు మీటర్ ఎట్టిపరిస్థితుల్లో పెట్టేది లేదని కేసీఆర్ అన్నారు. అక్కడున్న రజినీకాంత్కు అర్థం అయింది కానీ మన గజినీలకు అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్లో కుర్చీల కోసమే కొట్లాటలుగానీ అభివృద్ధిని ఆలోచించరని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి హరీశ్రావు మెజార్టీ తరువాత చింత ప్రభాకర్కు అంత మెజార్టీ యివ్వాలని కోరారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏర్రొల శ్రీనివాస్, నరహరిరెడ్డి, జైపాల్ రెడ్డి, పట్నం మాణిక్యం, ఆత్మకూరు నగేష్, కొండల్ రెడ్డి, కసాల బుచ్చిరెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానాన్ని తీసుకువచ్చారు.

హరీశ్రావు కృషితో అభివృద్ధి

సిద్దిపేట నియోజకవర్గం విద్య, వ్యాపారం, వ్యవసాయం, పారిశ్రామిక, వైద్య ఇలా అన్ని రంగాలలో మంత్రి హరీశ్రావు కృషితో అభివృద్ధి చెంది రాష్ట్రానికి తలమానికంగా నిలిచింది. వ్యవసాయ, పశువుల, మనుషులకు సంబంధించిన విద్యతో పాటు, అన్ని రకాల విద్యాలయాలు సిద్దిపేటలో నెలకొన్నాయి. త్వరలోనే సిద్దిపేటలో ఒక యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు ఈ మధ్యనే కేసీఆర్ ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్ నిర్మాణం చేపట్టి, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐ టి హబ్ నిర్మాణం, మందపల్లి వద్ద జపాన్, చైనాల సహకారంతో ఈ ప్రాంత వ్యక్తులకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల నిర్మాణం జరిగింది. అన్ని రంగాలలో సిద్దిపేట నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు.

2.28 లక్షల మంది ఓటర్లు

సిద్దిపేట నియోజకవర్గంలో 2,28,523 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,12,934 మంది కాగా, 1,15,520 మంది మహిళలు ఉన్నారు. 69 మంది ఇతరులు ఉన్నారు. నియోజకవర్గంలో మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నది.

ప్రాతినిధ్యం వహించిన శాసనసభ సభ్యులు

సంవత్సరం	పేరు	రాజకియ పార్టీ
1952	ఏడ్ల గురవారెడ్డి	పి.డి.ఎఫ్. పార్టీ
1957	పి.వి.రాజేశ్వర్ రావు	భారత జాతీయ కాంగ్రెస్
1962	సోమేశ్వర్ రావు	స్వతంత్ర
1967	వి. బి. రాజు	కాంగ్రెస్
1970 (ఉప ఎన్నిక)	అనంతుల మదన్ మోహన్	కాంగ్రెస్
1972	అనంతుల మదన్ మోహన్	కాంగ్రెస్
1978	అనంతుల మదన్ మోహన్	కాంగ్రెస్
1983	అనంతుల మదన్ మోహన్	కాంగ్రెస్
1985	కల్వకుంట్ల చంద్రశేఖరరావు	టీడీపీ
1989	కల్వకుంట్ల చంద్రశేఖరరావు	టీడీపీ
1994	కల్వకుంట్ల చంద్రశేఖరరావు	టీడీపీ
1999	కల్వకుంట్ల చంద్రశేఖరరావు	టీడీపీ
2001 (ఉప ఎన్నిక)	కల్వకుంట్ల చంద్రశేఖరరావు	టీఆర్ఎస్
2004	కల్వకుంట్ల చంద్రశేఖరరావు	టీఆర్ఎస్
2004 (ఉప ఎన్నిక)	టి. హరీశ్ రావు	టీఆర్ఎస్
2008 (ఉప ఎన్నిక)	టి. హరీశ్ రావు	టీఆర్ఎస్
2009	టి. హరీశ్ రావు	టీఆర్ఎస్
2010 (ఉప ఎన్నిక)	టి. హరీశ్ రావు	టీఆర్ఎస్
2014	టి. హరీశ్ రావు	టీఆర్ఎస్
2018	టి. హరీశ్ రావు	టీఆర్ఎస్

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి
- జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరిగే ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని హెచ్చరించారు. ఎన్నికల ముందస్తు చర్యల్లో భాగంగా నర్సాపూర్ పట్టణంలో చౌరస్తా నుంచి బస్టాండ్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు జిల్లా పోలీస్, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కవాతును ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ప్రారంభించినారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు. బాధ్యతగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని కోరారు. ఎన్నికల నియమావళి పట్ల ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసు ఫ్లాగ్ మార్చ్ ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర బలగాలు జిల్లా అంతటా కవాతు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ షేక్ లాల్ మధార్, ఎస్సై శివకుమార్, కేంద్ర బలగాలు ఉన్నారు.

సునీతారెడ్డి రాజకీయ ప్రస్థానం



నవ తెలంగాణ నర్సాపూర్

శివంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన స్వర్గీయ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి మరణానంతరం వంటింటికే పరిమితమైన సునీత లక్ష్మారెడ్డి అనుకోన్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. సునీత రెడ్డి 1999లో అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్రంలోనే తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. జెడ్పీటీసీగా ఉన్న సునీత రెడ్డి భర్త లక్ష్మారెడ్డి 1999లో అకాల మరణంతో అప్పటివరకు గృహిణిగా ఉన్న సునీత రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. 1999లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి గెలుపొందింది. రాజకీయాలంటే తెలియని ఆమె అనతి కాలంలో రాజకీయాలను అవగతం చేసుకొని వరుసగా 2004, 2008 గెలుపొంది కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన సమయంలో ఆయన క్యాబినెట్‌లో సైతం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మదన్ రెడ్డి చేతిలో రెండుసార్లు ఓటమి చెందారు. అనంతరం 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి పొందారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు బీఆర్ఎస్‌లో చేరిన ఏడాదికే రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్‌గా క్యాబినెట్ పదవి దక్కించుకొని బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా కీలక నేతగా పేరు తెచ్చుకున్నారు. సునీత లక్ష్మారెడ్డి ఏప్రిల్ 5న 1958లో జన్మించగా బీఎస్సీ వరకు చదువుకున్నారు. సునీతా లక్ష్మారెడ్డికి ఇద్దరు కుమారులు శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డిలు ఉన్నారు. ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ సమయం చిక్కినప్పుడల్లా నియోజకవర్గంలో పర్యటిస్తూ ఎప్పుడు చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ వివాద రహితురాలుగా సునీత రెడ్డికి మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి.

వారం రోజులుగా పైప్ లైన్ లీకేజ్

- వరి పంట కోసేది ఎట్లా : రైతు రాజం ఆవేదన
- పట్టించుకోని పంచాయతీ అధికారులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పైప్‌లైన్ మల్కా చెరువు కట్ట కింద పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు మొత్తం పంట పొలాలకు చేరుతుందని రైతు శెనగపల్లి రాజం ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట కోతకు వచ్చిందని పొలంలో నీరు చేరడంతో హార్వెస్టర్ రావాలంటే గంటకు రూ.4000 చొప్పున తీసుకుంటున్నారన్నారు. వారం రోజుల నుంచి పైప్‌లైన్ లీకు అయినప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని, గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తన పొలంలో నీరు చేరిందన్నారు. గ్రామంలో ఒకపక్క నీరు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, అవేమీ పట్టించుకోకుండా పైపులైన్ల మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్ లైన్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని రైతు రాజం కోరారు.

ఎంపీపీ, ఇద్దరు ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ రాజీనామా



నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. ఎంపీపీ చందన, ఆమె భర్త, మాజీ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, అర్కెల ఎంపీటీసీ మౌనిక రాజు, బాచారం ఎంపీటీసీ నాగమణి, కొత్తపల్లి రైతు సేవాసహకార సంఘం చైర్మన్ త్యార్ల రమేష్ డైరక్టర్ సుధాకర్, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డితో పాటు పలువురు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం పాపన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే కార్యకర్తలను కనీసం పలకరించిన పాపాన పోలేదని, ఆత్మాభిమానం చంపుకొని కొనసాగడం ఇక తమ వల్ల కావడం లేదన్నారు. అందువల్లే పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.

క్రీడా స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ- కొల్చారం

క్రీడా స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వై.మాందాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న వాలీబాల్, కబడ్డీ పోటీల ముగింపు సభలో పాల్గొన్న ఆయన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా వాలీబాల్ పోటీల్లో మొదటి విజేతగా సుధాకర్ టీం, రెండో విజేతగా సునీల్ టీం, కబడ్డీ విజేతలుగా ఆదర్శ్, ధన్‌రాజ్ టీంలు విజేతలుగా నిలువడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రియాజ్ గ్రామ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు హర్షవర్ధన్, మహేశ్వర్ రెడ్డి, బండి మల్లేశం, గోవర్ధన్, క్రీడాకారులు లక్ష్మణ్, అశోక్, శ్రీశైలం, అరవింద్, సుధాకర్, రాఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలి

- రాష్ట్ర మాజీ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మెన్ గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు రేఖల శేఖర్ గౌడ్‌లు కార్యకర్తలకు సూచించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో బుధవారం ముఖ్య నాయకుల సమావేశాన్ని స్థానిక అతిథి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నుంచి మండలంలో ఇంటింటి ప్రచారం ప్రారంభిస్తున్నట్లు, ప్రతి ఒక్కరూ ప్రచార కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఇక్కడి రైతులు ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా కేసీఆర్ ఉన్న రోజుల్లోనే ఉమ్మడి తూప్రాన్ మండలానికి 13 చెక్ డ్యాములు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేశారన్నారు. హల్దీ వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లపై నేడు కాళేశ్వరం జలాలు పరుగులు తీస్తున్నాయన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. గురువారం నుంచి ప్రతి గ్రామంలో నిర్వహించే ప్రచారానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేశ్వర్ ముదిరాజ్, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్, ఉప సర్పంచ్ మండల అధ్యక్షుడు మన్నె ధర్మేందర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జావిద్ పాషా, నాయకులు రాహుల్ రెడ్డి, పాలాటా రమేష్, నరాల పెంటయ్య, పంజా బిక్షపతి ముదిరాజ్, రమేష్ పాల్గొన్నారు.

నేషనల్ హైవే రోడ్డు డ్రైనేజీ డ్యామేజ్

నాసిరకం పనులు చేస్తున్న సదరు కాంట్రాక్టర్



నవతెలంగాణ-నిజాంపేట

ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలతో నేషనల్ హైవే రోడ్డును నిర్మిస్తున్నది. మెదక్ జిల్లా కేంద్రం నుంచి వరంగల్ జిల్లా హసన్పర్తి వరకు హైవే రోడ్డు పనులు ప్రారంభించారు. అందు లో భాగంగానే నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు వెంబడి నిర్మిస్తున్న డ్రైనేజీ పై నుంచి లారీ వెళ్లడంతోనే డ్రైనేజీ కూలిపోయింది. డ్రైనేజీ పైన స్లాబు వేశారు కానీ వాటర్ క్యూరింగ్ చేయడం లేదని నాసిరకం పనులు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేషనల్ హైవే రోడ్డు అథారిటీ అధికారులు వెంటనే స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్‌లో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దుర్గామాత శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక మహంకాళి దేవాలయం ఆవరణలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దుర్గామాత మాలదారులు, ప్రజలు అధిక సంఖ్యలో ప్రతిరోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బుధవారం అంగరంగ వైభవంగా నిమజ్జన శోభాయాత్రను గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తిశ్రద్ధల మధ్య మాలదారుల భజనలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. నిమజ్జన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఫుడ్ చైర్మెన్ గంగ మల్ల ఎలక్షన్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డిలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

లారీల కొరత లేకుండా చూస్తాం తహశీల్దార్ గఫ్ఫార్



నవతెలంగాణ-కొల్చారం : మండల పరిధిలోని సంగాయిపేట, కొంగోడ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ గఫ్ఫార్, ఎంపీడీవో గణేష్ రెడ్డిలు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. సంగాయిపేటలో మంజీర వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మానస శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి తహశీల్దార్ గఫ్ఫార్, ఎంపీడీవో గణేష్ రెడ్డిలు ప్రారంభించారు. అంతకుముందు కొంగోడ్‌లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో గణేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2203, బి-గ్రేడ్ రూ.2183 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంగాయిపేట మంజీర రైతు ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఆర్ఐ ప్రభాకర్, వైస్ చైర్మెన్ నర్సమ్మ సీఈవో కొమురయ్య ఏఈవో నిరోష, ఏపీవో మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు మల్లికార్జున్, వెంకట్ రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ఆర్థిక అక్షరాస్యత ఉత్సవాలపై అవగాహన

- మహిళా సంఘాలకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్న బ్యాంక్
- రైతులకు రుణాలను తక్కువ రేటుకే
- ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన





నవతెలంగాణ-నిజాంపేట్

రైతులకు, డ్వాక్రా మహిళా సంఘాలకు ఏపీజీవీబీ బ్యాంక్ రుణాలపై బుధవారం విభూతి బ్రదర్స్ బుర్ర కథ కళాజాత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఏపీజీవీబీ మేనేజర్ మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మురళి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి జీవన జ్యోతి పథకం, సురక్ష బీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం, రికవరింగ్ డిపాజిట్ లాంటి ఎన్నో పథకాల ప్రజలకు కల్పించారన్నారు. మహిళా సంఘాలకు తక్కువ వడ్డీతో లోన్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఖాతాదారునికి ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందన్నారు. ఆర్థిక అక్షరాస్యత గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ బ్యాంక్ సదుపాయాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా రవాణా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు అన్నారు. ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకున్నట్లైతే ఒకవేళ ఖాతాదారుడు మరణించినట్లయితే నామినిగా ఉన్న కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి లోను ప్రతి సంవత్సరం మే నెలలో రినివల్ చేసుకోవాలన్నారు. మీ ఫోన్‌లకు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి నంబర్లు చెప్పాలని అడిగినచో మీరు చెబితే మీ డబ్బులు కాజేస్తారని తెలిపారు. అలా చేస్తే మొదటగా 1930 డయల్ చేయాలని తెలిపారు. ఏపీజీవీబీ ఆధ్వర్యంలో పిండి గిర్ని పౌల్ట్రీఫాం లాంటి వాటికి కూడా లోన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే నేటి కాలంలో జరిగే ఆన్‌లైన్ మోసాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నోడల్ ఆఫీసర్ రవికుమార్, క్యాషియర్ రవిమనోహర్, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ సీసీ స్వరూప, బ్యాంక్ మిత్ర మురళి, రమేష్, రవి డ్వాక్రా మహిళా సంఘాల లీడర్లు రేణుక, నాగరాణి, స్వప్న జ్యోతి, మంగ డ్వాక్రా మహిళలు రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

అందోల్‌లో హోరాహోరీ..





- ప్రచారంలో చంటి క్రాంతి కిరణ్ బిజీబిజీ
- వ్యూహాత్మకంగా అడుగులేస్తున్న దామోదర
- జోరు పెంచని బాబు మోహన్

నవతెలంగాణ-పుల్కల్

ఆందోల్ నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం రోజు రోజుకి వేడెక్కుతున్నది. ముఖ్యంగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, బీఆర్ఎస్ నుంచి రెండోసారి చంటి క్రాంతి కిరణ్, బీజేపీ నుంచి మాజీ మంత్రి బాబు మోహన్ బరిలోకి దిగనున్నారు. దీంతో ఇక్కడ పోరు ఆసక్తి కరంగా మారింది. ఇప్పటికే ఒకరిని మించి ఒకరు ప్రచార కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉంటున్నారు. గ్రామ స్థాయి కార్యకర్తలతోనూ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అందరినీ ఒకతాటి పైకి తెస్తున్నారు. అసంతృప్తులను బుజ్జగిస్తూ ముందుకు సాగుతున్నారు. ఏది ఏమైనా ప్రత్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొందాలను ఎవరకీవారే వ్యూహాత్మక ప్రణాళికలు రచిస్తున్నారు.

ప్రచారంలో బిజీబిజీ..

రెండు నెలల ముందుగానే అభ్యర్థిత్వం ఖరారు కావడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ నియోజకవర్గంలో ప్రచారంలో మునిగిపోయారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించడం, బైక్ ర్యాలీలు, సభలు సమావేశాలతో ప్రచార స్పీడ్ పెంచారు. ఇప్పటికే అందోల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని.. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వాగ్దానాలు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ తమ కూతురు త్రిష దామోదర్‌ను ప్రచారం కోసం రంగంలోకి దింపారు. ఆమె గత రెండు నెలల నుంచే మండలాల్లోని ప్రతీ గ్రామంలో 'గడప గడపకు మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి' అంటూ ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో దాదాపుగా అందరూ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ గ్రామంలోని ముఖ్య నాయకులతో ఈసారి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చిస్తున్నారు. అలాగే దామోదర రాజనర్సింహ కూడా యువతకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే యువతకు ప్రాధాన్యం ఇస్తుండడంతో పార్టీలో పలువురు సీనియర్ నాయకులు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. ఇకపోతే బీజేపీ తరపున బరిలో ఉన్న బాబు మోహన్ గత 15 రోజులుగా ప్రచారాన్ని ప్రారంభించారు. కానీ ఇప్పటికీ ప్రచార జోరును మాత్రం పెంచలేదు.

యువతకు ప్రాధాన్యం..

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గతానికంటే ఎక్కువగా యువతకు నాయకులు ప్రాధాన్యతనిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ ప్రచారం ఆరంభించినప్పటి నుంచి ఆయా గ్రామాల్లో యువజన సంఘాలపైన ప్రత్యేక దష్టి సారించారు. నియోజకవర్గంలో స్థానిక నినాదంతో రెండోసారి టికెట్ సాధించిన క్రాంతి కిరణ్.. సీనియర్ నాయకులను ప్రసన్నం చేసుకుంటూనే యువతపై ప్రత్యేక దష్టి సారిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ కూడా యువతకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. గత 6 నెలల నుంచే ఆయన సంగారెడ్డిలో యువకులకు పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. యువతలో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

సోషల్ మీడియాలో హల్‌చల్..

ఈ ఎన్నికల్లో ప్రచార సరళి నూతన పుంతలు తొక్కుతుంది. లేటెస్ట్ టెక్నాలజీని వాడుకుని నాయకులు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్‌ల ద్వారా ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. ప్రచారంలో తమకు అనుకూలంగా ఉండే అంశాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పెడుతున్నారు. అందుకోసం తమ అనుచరుల్లో చురుకుగా ఉన్న యువకులకు సోషల్ మీడియా బాధ్యతలను అప్పగిస్తున్నారు. దామోదర్ రాజనర్సింహ అయితే సోషల్ మీడియాకు ఏకంగా పట్టణ, మండల, నియోజకవర్గ కోఆర్డినేటర్లను నియమించారు. వారిని చూసి మిగతా నాయకులు కూడా సోషల్ మీడియా వైపు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది.

అనవసర గొడవలకు పోయి ఇబ్బందులు పడొద్దు

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌లకు కౌన్సెలింగ్



నవతెలంగాణ-సంగారెడ్డి

అనవసర గొడవలకు పోయి ఇబ్బందులు గురికావొద్దని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ హెచ్చరించారు. సంగారెడ్డి, పటాన్‌చెరు సబ్ డివిజన్‌లోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సుమారు 500 మంది రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌లతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పుట్టుకతో ఎవరు కూడా నేరస్తులు కారని.. వారు పెరిగిన పరిసరాలు, పరిస్థితుల ప్రభావాలతో సస్పెక్ట్, కేడీలు, రౌడీ షీటర్‌లుగా మారుతారన్నారు. అలాంటి వారు కూడా మంచి ప్రవర్త నతో తిరిగి మామూలు వ్యక్తులుగా మారే అవకాశం ఉన్నదని.. అది కూడా వారి చేతుల్లోనే ఉన్నదన్నారు. ఎన్నికల వేళ నిఘా మరింత ఎక్కువగా ఉంటుందని, ఎలాంటి గొడవల్లో తల దూర్చకుండా సత్‌ప్రవర్తన కలిగి ఉంటే.. వారిపై ఉన్న హిస్టరీ షీట్లను తొలిగిస్తామన్నారు. అనవసర గొడవలకు పోయి ఇబ్బందులకు గురి కావొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.పి.అశోక్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, పటాన్ చెర్వు డియస్పి పురుషోత్తం, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, సంగారెడ్డి, పటాన్‌చెరు సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

తనిఖీల్లో 19 కిలోల వెండి వస్తువులు స్వాధీనం

నవతెలంగాణ-మునిపల్లి

సరైన ఆధారాల్లేకుండా తరలిస్తున్న 19 కిలోల వెండి బహుకరణ వస్తువులను వాహన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 65వ నంబర్ జాతీయ రహదారిపై కంకోల్ టోల్ ప్లాజా వద్ద బుధవారం వాహన తనిఖీని చేపట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్ వైపు వస్తున్న బీఆర్ ట్రావెల్స్ బస్సులో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన నరేందర్ సిర్వి అనేవ్యక్తి వద్ద 19 కిలోల వెండి బహుకరణ వస్తువులు లభ్యమయ్యాయి. ఆ వస్తువులకు సంబంధించిన సరైన ఆధారాలు చూపకపోవడంతో.. ఎన్నికల కోడ్ దృష్ట్యా వాటిని స్వాధీనం చేసుకున్నట్టు శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆ వస్తువులను అందోల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించామన్నారు. కాగా ఆ వెండి బహుకరణ వస్తువుల విలువ దాదాపు రూ.15 లక్షల ఉంటుందన్నారు.




ముదిరాజ్ మహాసభ కార్యవర్గం సమావేశంలో పట్నం మాణిక్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యవర్గ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్, మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, తెలంగాణ ముదిరాజ్ ముఖ్య పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంకు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజుల మహాసభ ప్రతినిధులు, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ అన్నారు. బుధవారం గజ్వేల్ సమీపంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందని గుర్తు చేశారు. ముదిరాజ్ బిడ్డలకు సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో ముదిరాజులందరూ బీఆర్ఎస్ గెలుపుకు సాయి శక్తుల కృషి చేయాలన్నారు. అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ మూడోసారి పోటీ చేస్తుండడంతో స్థానిక ముదిరాజ్ కులస్తులు సీఎం గెలుపుకు కృషి చేయాలని కోరారు. ముదిరాజులు ఆర్థికంగా సామాజికంగా బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణం కట్టుకున్నారన్నారు. ముదిరాజ్ మహాసభ నాయకులు కొటాల యాదగిరి, బల్ల సత్తయ్య, న్యాయవాది చంద్రశేఖర్, కనకయ్య, గోపాల్, నరేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రఘునందన్ దుబ్బాకకు పట్టిన శని



నవతెలంగాణ- దుబ్బాక

ఎమ్మెల్యే రఘునందన్ దుబ్బాకకు పట్టిన శని అని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. బుధవారం ఓ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడేళ్లుగా కౌన్సిల్ మీటింగ్‌కు రమ్మని ఆహ్వానం పంపినా ఒక్కరోజు కూడా రాలేదని, మున్సిపల్ కౌన్సిల్ ఎజెండా పట్ల స్పందించలేరన్నారు. మున్సిపల్ అభివృద్ధికి సహకరించకపోగా పనులు కాకుండా టెండర్లను అడ్డుకున్నారని, మూడేళ్ల పాలనలో ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఏం చేశారని ప్రశ్నించారు .రూపాయి తేరుగాని కత్తెర, కొబ్బరికాయ పట్టుకొని వస్తారని ఎద్దేవా చేశారు. మంత్రులు కేటీఆర్,హరీశ్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి రూ.20 కోట్లు మేం తెస్తే అవి తనవల్లే వచ్చాయని ఎమ్మెల్యే చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

కేసీఆర్ తోనే సుస్థిర సమగ్రాభివృద్ధి సాధ్యం

- సామాజిక ఉద్యమకారులు శ్రీహరి యాదవ్



నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి స్వయం పాలనలో మాత్రమే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని చాటినటువంటి వ్యక్తి కేసీఆర్ అని సామాజిక ఉద్యమ నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి స్వయం గౌరవం, సామాజిక న్యాయం, స్వయం పాలనతోనే సాధ్యమని ఆచరించి రుజువు చేసిన నాయకులు సీఎం కేసీఆర్ అన్నారు. టికెట్ల కేటాయింపు సైతం ఢిల్లీ పై ఆధారపడి రేపు ముఖ్యమంత్రి పీఠంలో ఎవరు కూర్చోవాలనేది కూడా నిర్ణయించేది ఢిల్లీ నాయకులు అయినప్పుడు కుర్చీల కుమ్ములాటలో ఢిల్లీ చుట్టూ తిరిగే పరిస్థితి తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ నాయకత్వంతోనే సుస్థిరపాలన సాధ్యమని శ్రీహరి యాదవ్ స్పష్టం చేశారు.

అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్

- పేదలు గౌరవంగా బ్రతకాలన్నదే బీఆర్ఎస్ ధ్యేయం
- పేమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా బ్రతకాలన్నదే కేసీఆర్ లక్ష్యం, పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఆయన కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన విలేఖరులతో మాటాడుతూ పేదల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయగా, అందుకు భిన్నంగా సీఎం కేసీఆర్ సకలజనుల ఆర్థికాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం చేపట్టగానే ప్రతి ఇంటికి రూ.5 లక్షల భీమా వర్తింపజేస్తామని, తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం, ఆసరా పెన్షన్ కింద వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రూ.3016 ఇవ్వనుండగా , దశలవారీగా రూ 5016, ప్రతి దివ్యాంగుడికి రూ 6 వేల పెన్షన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. అగ్రవర్ణ పేదలకు సైతం గురుకులాలు ఏర్పాటు చేసి విద్యాబోధన అందించనున్నట్లు స్పష్టం చేశారు. పేద కుటుంబాల మహిళలకు సౌభాగ్యలక్ష్మీ పథకం కింద రూ.3 వేల జీవనభృతి, రూ.400కే వంట గ్యాస్ అందించనున్నట్లు చెప్పారు .

సొంత గూటికి ఉద్యమకారుడు రాంపల్లి సతీష్



నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ నాయకులు రాయపోల్ దివంగత ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ కుమారుడు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సొంత గూటికి చేరడం జరిగిందని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అహ్మదీపూర్ రాజు గౌడ్ అన్నారు. బుధవారం దుబ్బాకలో రాంపల్లి సతీష్ కొత్త ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన రాంపల్లి సతీష్ బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో రాయపోల్ మండల కేంద్రం ఎంపీటీసీ ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో సతీష్ వాళ్ళ అమ్మ యాదమ్మకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీగా అవకాశం కల్పించింది. ఆ ఎన్నికలలో యాదమ్మ భారీ మెజార్టీతో గెలుపొందగా సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అనివార్య కారణాల వల్ల సతీష్ బీజేపి పార్టీలో చేరారు. రాంపల్లి సతీష్ మరికొంతమంది యువకులతోపాటు తిరిగి మళ్లీ సొంతగూటికి బీఆర్ఎస్ పార్టీలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగిందన్నారు. రాబోయే సాధారణ శాసనసభ ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలందరూ కలిసి పని చేస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ ముందుడుగు

- ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

అభివృద్ధి పథంలో తెలంగాణ ముందుడుగు వేస్తుందని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, బీజేపీ అభ్యర్థి ఈటల డిపాజిట్ గల్లంతే అని మర్కుక్ మండల బీఆర్ఎస్‌పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన మర్కుక్‌లో నవతెలంగాణతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రామాలు వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందని, దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గం రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. రానున్న ఎలక్షన్‌లో భారీ మెజార్టీతో సీఎం కెసిఆర్‌ను గెలిపిస్తామని, ప్రజలు అభివృద్ధి చేస్తున్న పార్టీని ఆదరించాలన్నారు.

మాదిగల విశ్వరూప సదస్సును విజయవంతం చేయండి

- ఎమ్ఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు సల్ల శ్రీనివాస్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా గత 29 సంవత్సరాల నుంచి అనేక రకాలుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్రను ఈనెల 28న ప్రజ్ఞాపూర్‌కు చేరుకుంటుందని ఎమ్ఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రజ్ఞాపూర్‌లోని హమాలి సంఘం నాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా మాదిగలు, మాదిగ ఉపకులాలు ఉపాధ్యాయ, ఉద్యోగ రంగాలలో ఎంతో నష్టపోతున్నారన్నారు .ఇందుకు ఎస్సి వర్గీకరణే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్ర ఈనెల 28న ప్రజ్ఞాపూర్‌కు వస్తున్న సందర్భంగా మహాసభను విజయవంతం చేయాలని మహాసభ కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశంలో ప్రజ్ఞాపూర్ హమాలి సంఘం నాయకులు నర్సీ మల్లేశం, క్యాసారం కృష్ణ, సల్ల మహిపాల్, లష్కర్ వంశీ, సైదమ్మోళ్ల సత్యనారాయణ, చిన్నోళ్ల నర్సింలు, సల్ల రామచంద్రము, నర్సీ లింగం, ఈది మహి, నర్సీ నిఖిల్, ఎలుకంటి మల్లేష్, సల్ల సాయిలు పాల్గొన్నారు.

జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-బెజ్జంకి: మండలంలోని అయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం బుధవారం జోరందుకుంది. మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు వంగాల నరేశ్, బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో సర్పంచ్ టేకు తిరుపతి అధ్వర్యంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి కోరుతున్నారు. గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేసే పార్టీ కాంగ్రెస్

- బీఆర్ఎస్ అంటేనే మోసం మాటలు, వాగ్దానాలు
- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ కాంగ్రెస్ అని, బీఆర్ఎస్ పార్టీ అంటేనే మోసం మాటలు, వాగ్దానాలని చేర్యాల మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉడుముల భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు మండలాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను, అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, పార్టీ చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేష్, పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల భాస్కర్ రెడ్డి, ముస్త్యాల యాదగిరి, తుమ్మలపల్లి సంజీవులు, ఎలుగల దుర్గయ్య, కాటం మల్లేశం, మంజ మల్లేశం, కాటం శ్రీనివాస్, తుమ్మలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా




నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీగా పదేళ్లు దుబ్బాక అభివృద్ధికి ఎంతో కృషి చేశా..తనను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి దుబ్బాకను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తలు, బూత్ ఇన్చార్జిల సమావేశంలో టీ.ఎస్.ఐ.సీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావుతో కలిసి ఎంపీ పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చల్లని పాలనతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, నెర్రలు వారిన దుబ్బాక భూముల్లో పచ్చని పంటలు పండిస్తున్నారన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ నాయకులు ఉంటే సోషల్ మీడియాలో బీజేపీ నాయకులున్నారన్నారు. ఈ 35 రోజులు ప్రతి కార్యకర్త ఓ సైనికుని వలె కష్టపడాలని దిశా నిర్దేశం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆస్క రవి, వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, పీఏసిఎస్ శేర్ల కైలాశ్, చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ నమిలే భాస్కరాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, భూంపల్లి మనోహర్ రావు, సోలిపేట సతీష్ రెడ్డి, మామిడి మోహన్ రెడ్డి, కోమటరెడ్డి రజనీకాంత్ రెడ్డి, చిందం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

గౌరవం లేని చోట పని చేయడం సాధ్యం కాదు

- నేడు ఈటెల ఆధ్వర్యంలో భారీ చేరికలు
- మాజీలు ముకుమ్మడిగా బీఆర్ఎస్‌కు రాజీనామా



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్:

గజ్వేల్ నియోజకవర్గ ప్రజల కళలు కళలుగానే మిగిలాయని, వారి కళల ను సహకారం చేసేందుకే మాజీ మంత్రి, హుజు రాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నారని గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ ఎస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఓఫం క్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గౌరవం లేని చోట పనిచే యడం ఏఒక్కరికి సాధ్యం కాదని, గజ్వేల్‌లో బీఆర్ఎస్ పార్టీ పురుడు పోసిందే మేమని అలాం టి తమకు పార్టీలో గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి కోసం శ్రమించామని, రెండుసార్లు సీఎంగా గెలిపించుకున్నామన్నారు. అలాంటి మాకు పార్టీలో నిలకడ, గుర్తింపు లేకుండా చేస్తు న్న నాయకులకు ప్రజలే ప్రస్తుత ఎన్నికల్లో గుణపాఠం చెప్తారన్నారు. గురువారం ఈటల రాజేందర్ సమక్షంలో గజ్వేల్ నియోజకవర్గం నుండి 5 వేల మంది పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రక టించారు. కొన్ని రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, టేకులపల్లి రామ్ రెడ్డి, సింగం సత్తయ్య, సురేష్ గౌడ్, అడ్వకేట్ రమణ, మధుసూదన్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, సందీప్, మంగళంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు జన్మదినం సందర్భంగా ఈరోజు ప్రగతి భవన్ లో రాష్ట్ర సీఎం కేసీఆర్‌ను, రాష్ట్ర మంత్రి హరీశ్ రావులను కలిసి ఆశీస్సులు తీసుకున్నట్లు మున్సిపల్ రాజనర్సు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన జన్మదిన సందర్భంగా కేసీఆర్‌ను, హరీశ్ రావును కలిసి ఆశీస్సులు తీసుకుంటానని తెలిపారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-వర్గల్

జవహర్ నవోదయ విద్యాలయలో 2024-2025 విద్యాసంవత్సరం తొమ్మిదవ, పదకొండవ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరానికి గాను తొమ్మిదవ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ 01.05.2009 నుంచి 31.07.2011 తేదీల మధ్య జన్మించి ఉండాలని, పదకొండవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉమ్మడి మెదక్ జిల్లాలో చదువుతూ 01.06.2007 నుంచి 31.07.2009 తేదీల మధ్యలో జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏదేని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు ఉచితంగా ఆన్ లైన్‌లో 31.10.2023లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రెండు తరగతుల ప్రవేశ పరీక్ష 10.02.2024 న నిర్వహించనున్నట్లు తెలిపారు.

రైతు సమైక్య ఆధ్వర్యంలో అలైబలై



నవతెలంగాణ-సంగారెడ్డి

దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించిన అలైబలై కార్యక్రమంలో తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో రైతులు, పూర్వ విద్యార్థుల మిత్ర బృందం, వీర శైవలింగ బలిజ సమాజం నాయకులు సభ్యులు పాల్గొన్నారు. ఒకరిని ఒకరు జంబీ ఆకులు ఇచ్చి అలింగణం చేసుకున్నారు. నవంబర్ నెలలో జరిగే ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీ రాజ్ మాట్లాడుతూ సంగారెడ్డి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైపాల్, సంఘశెట్టి, వెంకట్రావు, శివయ్య, శంకర్, జాలిల్, రాజు, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదప్ప తదిరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సునీతారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి.ఫామ్ అందుకున్న ప్రస్తుత మహిళా కమిషన్ పర్సన్ సునీత రెడ్డి బుధవారం సాయంత్రం యాదగిరిగుట్టలోని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్ గౌడ్,, ఎల్లం తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలి

మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ పరశురామ్

నవతెలంగాణ-జగదేవపూర్

పారిశుధ్య కార్మికుల కుటుంబాలను మానవతామూర్తులు ఆదుకోవాలని మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ కె.పరశరామ్ అన్నారు. జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన ముగ్గురు పారిశుధ్య కార్మికులు ఇటీవల బతుకమ్మ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. బుధవారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నరేష్ గుప్త సహకారంతో మట్టి మనిషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు యాభై కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేస్తే కానీ పూట గడిచే కుటుంబాలు ప్రమాదవశాత్తు మృతి చెందడం చాలా బాధకరమన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు జర్నలిస్టు నరేష్, ఉప్పలయ్య, ఐలయ్య, కనకయ్య, ప్రభాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూరు మాజీ ఉపసర్పంచ్ మల్లారపు రాజు తండ్రి గుండెపోటుతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశంలు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, పీఎసీఎస్ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు నంద శ్రీనివాస్, నాయకులు సోమయ్య, ప్రభాకర్,మహేందర్ రెడ్డి, సత్యం, రాజు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో సిరిగోజి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న చేగుంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ బుధవారం ఆ కుటుంబాన్ని నాయకులు, పాలకవర్గంతో కలిసి పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం నేరుగా అందజేశారు. నేనున్నానంటూ ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువత అధ్యక్షులు వంశీ, పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్



శాసనసభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి.వి ప్యాట్స్ వినియోగం తీరుపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ అన్నారు, బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ బృంద ప్రధాన అధికారి ఆయోధ్య రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ రోజు ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రిసెండింగ్ ఆఫిసర్లు, సెక్టర్ అధికారులకు వివి ప్యాట్ మిషన్, బ్యాలెట్ యునిట్, కంట్రోల్ యూనిట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రారంభించే ముందు మాక్ పోలింగ్ నిర్వహించు విధానం, ఈ.వి.ఎమ్‌లు, వి.వి.ప్యాట్స్ కనెక్షన్లు, బ్యాలెట్ యూనిట్లు సెట్టింగ్‌ను తనిఖీ చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం శిక్షకులు వీటికి సంబంధించిన మ్యాన్యువల్స్‌పై సంపూర్ణ అవగాహన కలిగి సిద్ధంగా ఉండాలన్నారు. సీరియస్‌గా పరిగణించి విధులు



నిర్వర్తించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్ ప్రక్రియను గూర్చి అందించిన బుక్ లెట్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి విధినిర్వహణలో ఎలాంటి అవరోధాలు లేకుండా పని చేయాలని అధికారులను ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్వోలు గరిమా అగ్రవాల్, బన్సీలాల్, రమేష్ బాబు, బెన్ షాలం, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రరెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సమన్యాయం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి

నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సన్నద్ధమవ్వాలని మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని మాజీ డైరెక్టర్ జంగిలి తిరుపతి, గౌడ సంఘ అధ్యక్షులు గైని శ్రీను, పలువురు బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు, కుల సంఘాల నాయకులు రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, నాయకుడు మనాల రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ హజరై పార్టీలో చేరిన అయా పార్టీల శ్రేణులకు, కుల



సంఘాల నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. నాయకులు రత్నాకర్ రెడ్డి, రొడ్డ మల్లేశం, మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, మంకాల ప్రవీన్, శానగొండ శరత్, పోతిరెడ్డి మధుసూధన్ రెడ్డి, చింతలపల్లి జనార్ధన్ రెడ్డి, దోనే వెంకటేశ్వర్ రావు, మెట్ట నాగారాజు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో బైక్ ఢీ ముగ్గురికి గాయాలు



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం లకుడారం స్టేజి వద్ద రాజీవ్ రహదారిపై ఆటో, మోటార్ సైకిల్ ఢీ కొట్టుకోవడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సిద్దిపేట నుంచి కుకునూరుపల్లి వైపు వెళ్తున్న మోటార్ సైకిల్, అదే వైపు వెళ్తున్న ఆటో వెనుక వైపున ఢీ కొట్టుకోవడంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న మల్లాద్రి(40), ఆటోలో ప్రయాణం చేస్తున్న రమణి(15), లక్ష్మీ(35)లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్‌లు అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- హుస్నాబాద్‌లో పోలీసుల కవాతు
- హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్ర ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ అన్నారు. నవంబర్ 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సీఐ ఎర్రల్ల కిరణ్, ఎస్ఐ మహేష్, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, కోహెడ ఎస్సై తిరుపతి, కేంద్ర బలగాలు ఎస్ఎస్బి (సశాస్త్ర సీమ బాల్)అధికారులు సిబ్బంది, పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం హుస్నాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన



వాతావరణం కల్పిస్తామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దని, తమకు నచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

పలు గ్రామాల్లో దుర్గా దేవి శోభాయాత్ర

నవ తెలంగాణ-కొండపాక : శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవి మండపాల వద్ద తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న దుర్గామాత శోభాయాత్ర బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని మర్పడగ గ్రామంలోని చైతన్య యూత్, పీఎసీఎస్ డైరెక్టర్ సెల్ బాలనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. అమ్మవారిని ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో పూజలు చేస్తూ మహిళలు కోలాటాలు ఆడుతూ గ్రామంలో పలు వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామంలోని చెరువులో నిమజ్జనం చేశారు. సిరసనగండ్ల గ్రామంలో మాలసంఘం దేవి యూత్ అసోసియేషన్ రాజలింగం ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవం నిర్వహించి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కరుణాకర్, భాస్కర్, శశి, ప్రశాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నంగునూరు మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో దుర్గమాతను ప్రతిష్టించిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి అమ్మవారి నిమజ్జనోత్సవం నిర్వహించారు. చిన్నారుల కోలాటాలు, పాటలు పాడుతూ యువతీ, యువకుల నృత్యాలతో గ్రామ విధుల గుండా దుర్గ మాత ఊరేగింపు చేపట్టారు. దేవీ పట్టు వస్త్రాలు వేలం పాట నిర్వహించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మిరుదొడ్డి : దుబ్బాక నియోజకవర్గంలోని అక్బరుపేట, భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన సుక్క రాజుని, రోడ్డు ప్రమాదానికి గురైన మంగలి దుర్గయ్యలను తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. బొంపల్లి ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ జిల్లా ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎరుమని దుబ్బరాజం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మంగలి రమేష్, బూత్ కన్వీనర్ నందాల కిషన్, నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు రాచమల్లు వినోద్ కుమార్, మంగలి రాజు ఉన్నారు.

యథేచ్ఛగా గ్రానైట్ దందా


- అనుమతులు లేకుండానే వ్యాపారం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు

నవతెలంగాణ-వర్గల్

జీవితంలో నాలుగు రాళ్ల వెనుకకు వేసుకోవాలని పెద్దలు చెబుతుంటారు. ఆ పెద్దలు చెప్పిన ఆర్థిక సూత్రాలనే రాళ్ల కొట్టి అక్రమంగా సొమ్మును వెనకకు వేసుకుంటున్నారు కొందరు అక్రమార్కులు. వర్గల్ మండలంలోని గిర్మపూర్ గ్రామ శివారులో నాణ్యమైన రాతి గుట్టలు ఉన్నాయి. ఈ గుట్టలోని గ్రానైట్‌ని చిన్నరాయిగా మార్చి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో నూతన భవన నిర్మాణాలకు ఈ గ్రానైట్‌ని సప్లై చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక



గ్రానైట్ రాయి ధర రూ.20లపై చిలుకు ఉన్నది. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా గ్రానైట్‌ని రాళ్లగా మార్చి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు వెనకేసు



కుంటున్నారు. రాళ్లను కొడుతూ అమ్ముతూ పోతే గుట్టలు కనుమరుగు అవుతాయని, అక్రమంగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గిర్మపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రగతి ప్రధాతకు పట్టం కడదాం

పటాన్‌చెరు ప్రగతిలో భాగస్వాములవుదాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి..
- బీఆర్‌ఎస్‌లో చేరిన జిన్నారం వైస్ ఎంపీపీ, ఖాజిపల్లి ఎంపీటీసీ, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్

నవతెలంగాణ-పటాన్‌చెరు, జిన్నారం

'ప్రగతి ప్రధాతకు పట్టం కడదాం.. పటాన్‌చెరు ప్రగతిలో భాగస్వాములవుదాం' అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ 100 సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఖాజిపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ కన్వీనర్ ఓం ప్రకాష్ తదితరులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణల సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలు తయారు చేయడమే తప్ప అమలు చేసిన చరిత్ర లేని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోను ప్రకటించి అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. నేడు అదే పంథాలో కొనసాగుతూ ప్రజలను మోసగించేం దుకు మరోసారి ఓట్లు అడిగేం దుకు బయలుదేరిందని దుయ్యబ ట్టారు. 14ఏండ్ల పాటు పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలంలో తెలంగాణ ప్రగతి.. దేశానికి దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పదేళ్ల కాలంలో 9వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారద ర్శకతతో సంక్షేమ



పథకాలను అందించామన్నారు. రాబోయే 40 రోజుల పాటు ప్రతీ కార్యకర్త పార్టీ విజ యానికి సంపూర్ణ సహకారం అందిస్తూ విజయంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక మంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్‌చెరు జడ్పిటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, గూ డెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పుష్ప నగేష్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డికి ఘన నివాళ్లు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ వ్యవస్థాపకులు, మాజీ వార్డు సభ్యులు కీ.శే మల్లారెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మల్లారెడ్డి కుమారు డు మాజీ వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి మల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి బుధవారం ఘన నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి గెలుపు కోసం పాదయాత్ర

నవతెలంగాణ-జిన్నారం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకొని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు సాధించాలని ఆకాంక్షిస్తూ వావిలాల సర్పంచ్ సుశాంతి నవనీతరెడ్డి ఆధ్వర్యంలో వావిలాల నుంచి ఏడుపాయల వన దుర్గ భవాని దేవాలయం వరకు స్థానిక యువత బృందం బుధవారం భారీ పాదయాత్రను చేపట్టారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ ఈ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినిత్యం అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని మరోమారు లక్ష పైచిలుకు మెజార్టీతో గెలిపించుకోవడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో భారీ మెజారిటీ సాధించడం లక్ష్యంగా ఈ పాదయాత్ర చేపట్టి.. అమ్మవారికి మొక్కు చెల్లించడం సంతోషంగా ఉందని



సర్పంచ్ సుశాంతి నవనీతరెడ్డి.. వారి బృందం ప్రకటించింది. పెద్దమ్మ గూడెం యువకులు దుబ్బక మహేష్ గౌడ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో నవనీత రెడ్డి బృందానికి ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం.రవీందర్, బీఆర్‌ఎస్ విలేజ్ గ్రామాధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచ్ జీవన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



జోరందుకున్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో 'గడపగడపకు కాంగ్రెస్ పార్టీ' జోరందుకున్నట్టు ఆ పార్టీ నాయకులు స్వాతి రాధాకృష్ణ అన్నారు. మండలంలోని క్యాసారం గ్రామంలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆరు ప్రణాళికలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఎంపీటీసీలు శ్రీనివాస్ నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి రవీందర్ గౌడ్, ప్రభు, లక్డారం నాయకులు పాల్గొన్నారు.

నియమావళిని ఉల్లంగించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పటాన్‌చెరు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి డబ్బు పంపిణీ చేశారని.. ఆయన పై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు, ఐన్‌టీయూసీ జిల్లా అధ్య క్షులు కొల్కూరి నర్సింహరెడ్డి డిమాండ్ చేశారు. పండుగ వేళ నగదు రూపంలో డబ్బులు పంపిణీ చేశారంటూ బుధ వారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సామాన్యుడు 50 వేలు తన అవసరా లకు తీసుకువెళ్తుంటే ఎన్నికల కోడ్ బూచి చూపే ఎన్నికల అధికారులు.. ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్ రెడ్డి దసరా పండుగ రోజు డబ్బులు పంచుతూ ఎన్నికల నియవావళి ఉల్లంఘనకు పాల్పడ్డా.. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బతుకమ్మ పండుగ పేరిట నియోజకవర్గంలో లక్షలాది రూపాయలను పంపిణీ చేసి.. అలాగే విద్యుత్ తెరలపై బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధుల ఫోటోలను ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కారిక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు హబిబ్ జాని, జిల్లా కన్వీనర్ వాజిద్ నాయకులు కిషన్ నాయవాది రామారావ్, గోపాల్, శామయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు..

గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం..

నవతెలంగాణ-సంగారెడ్డి, న్యాల్కల్

సంగారెడ్డి జిల్లాలో బుధవారం వేర్వేరు ఘటనల్లో గుర్తు తెలియని రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. సంగారెడ్డి పట్టణ శివారులోని మహబూబ్‌సాగర్ చెరువులో, అలాగే న్యాల్కల్ మండంలోని గంగ్వార్ శివారులో గల ఓ పాడుబడ్డ బావిలో గుర్తు తెలియని ఇద్దరి మృతదేహాలు దొరికాయి.



సంగారెడ్డి పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 11 గంటలకు మహబూబ్‌సాగర్ చెరువులో మృతదేహం తేలి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటికి తీసి.. అంబులెన్స్ ద్వారా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. కాగా మృతుని వయస్సు అందాద 40 నుంచి 45 ఏండ్ల ఉండొచ్చని సీఐ తెలిపారు. ఒంటిపై చాక్లెట్ కలర్ ఫుల్ డ్రాయర్ ఉన్నదని.. ఇతర ఎలాంటి వస్తువులు కలిగి లేడన్నారు. కాలకృత్యాలకు వెళ్లి కడుక్కునే సమయంలో ప్రమాద వశాత్తు కాలుజారి చెరువులో పడి చనిపోయి ఉండొచ్చని.. లేదా ఇతర ఏదైనా కారణంతో చనిపోయి ఉండవచ్చునన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతుని గురించి సమాచారం తెలిస్తే.. 0845527633, 8712656718 ద్వారా సమాచారం తెలియజేయాలన్నారు.



గంగ్వార్ శివారులో గల నీరున్న ఓ పాడు బడిన బావిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్టు హద్నూర్ ఎస్సై రాము నాయుడు తెలిపారు. ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే 8712656769 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.

యువకుడి దారుణ హత్య

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



(ఫైల్)

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన ఓ యువకుడు దారుణ హత్యగురయ్యాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన అజీమ్(34) మంగళవారం రాత్రి పది గంటల సమయంలో భోజనం చేసి ఇంటికి దగ్గరలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల ఖాళీ స్థలానికి వెళ్ళాడు. అక్కడ కొంత మంది వ్యక్తులు మద్యం సేవించిస్తుండగా.. వారితో వాగ్వివాదం జరిగింది.ఈ గొడవలో అజీమ్ తలపై కొట్టడంతో మృతి చెందాడు. రాత్రి డ్యూటీలో ఉన్న హుడా సెక్యూరిటీ సిబ్బంది గమనించి మృతుని కుటుంబానికి సమాచారం ఇవ్వగా వెళ్లి చూసేసరికే.. మృతి చెంది ఉన్నాడు. బొల్లారం సీఐ నయీముద్దీన్ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఖాజామొయినీద్దున్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్



శేకపుర్‌తాండా, జహీరాబాద్ పట్టణంలోని గుల్షన్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐడీసీసి చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ మచెందర్, టెలికాం చైర్మెన్ శంకర్ నాయక్, ఎస్టి సెల్ ప్రెసిడెంట్ హీరు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 29న జోగిపేటలో నిర్వహించే ఆందోల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ దళితుల బహిరంగ సభను జయప్రదం చేయాలని అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య పిలుపునిచ్చారు. జోగిపేటలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆందోల్ మండలంలోని దళిత ముఖ్య నాయకులతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభ గురించి మండలంలో గల ప్రతి గ్రామంలోని దళితులందరినీ చైతన్య పరుస్తూ.. వారికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిం చాలన్నారు. ప్రతీఒక్కరూ సమావేశానికి హాజర య్యే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర య్యా, ఎర్రారం దేవదాస్, పి. మొగులయ్య ప్రభాకర్, మానయ్యా, మహేం దర్, బుచ్చయ్య, మహిళా నాయకురాలు కమలమ్మతదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-జహీరాబాద్



బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని జీర్లపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ రామచంద్ర అన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు హనుమంతరావు పాటిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రామ్ చందర్, భాస్కర్, మహేందర్, వీరన్న పాటిల్. కటిక నరసప్ప , రమేష్, ప్రేమ్ కుమార్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీఆర్‌ఎస్ సీనియర్ నేత, జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో మున్సిపాల్టీలోని హనుమాన్ మందిరంలో, సాయిబాబా మందిరంలో ఆయన అభిమా నులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు తరలివచ్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేకును అభిమానులు, కార్యకర్తల సమక్షంలో రవీందర్‌రెడ్డి కట్ చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, రెడ్డి, కౌన్సిలర్లు వేణుపాత్రె రెడ్డి, బీరప్ప యాదవ్, బాలమణి రత్నం, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఆరు గ్యారెంటీ పథకాలు

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని హైద్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం గడపగడపకు ఆరు గ్యాంరెటీ పథకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో దామోదర రాజనరసింహను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్య క్షుడు బిజిలి మల్లేశం, గ్రామాధ్యక్షుడు హుస్సేన్, ఉపాధ్యక్షుడు తలారి కృష్ణ, ప్రకాష్, భీమన్న, ప్రసాద్, శ్రీకాంత్, సతీష్, నవీన్, యేవాన్, శ్రీను, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

తుల్జాపూర్‌కు యువకుల పాదయాత్ర

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు తుల్జాపూర్ భవాని మాత ఆలయానికి పాదయాత్రగా బయల్దేరారు. మల్గి గ్రామంలో సర్పంచ్ మారుతి యాదవ్, ఎంపీటీసీ శ్రీపతి శివానందాలు హాజరై పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు గెలవాలని అమ్మవారిని దర్శించకోనున్నారు. పాదయాత్ర వెళ్లిన వారిలో గ్రామస్తులు అర్జున్, భీమన్న, విట్టల్, యువకులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని వనంపల్లి, సిద్దపూర్, కక్కర్‌వాడ, చిలేపల్లి గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రం గదులను, పరిసరాలను, మరుగుదొడ్ల తదితరులను పరిశీలించారు. అంతకుముందు గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. గతంలో జరిగిన ఎన్నికల స్థితిగతులను తెలుసుకున్నారు. గ్రామస్తులందరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. అక్రమ మద్యం అమ్మకాలు, నిషేధిత పదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చిన్న సంగయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి చీర రూ.80 వేలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని మల్లికార్జుననగర్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులుగా నిత్యం వివిధ రూపాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ప్రజలకు దర్శనార్థం ఉంచారు. బుధవారం అమ్మవారి శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన వేలం కార్యక్రమంలో అమ్మవారి చీర రూ.80వేలకు పవన్ కుమార్ దక్కించుకోగా, అమ్మవారి నోట్ల దండను రూ.75 వేలకు రాజా సూర్యప్రభ దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న యాజమాన్యం



నవతెలంగాణ-సదాశివపేట

ఎంఆర్ఎఫ్ కంపెనీ కోట్లకు ఎదిగినా.. కార్మికుల జీవితాలకు భరోసా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ మండల కన్వీనర్ శంకరప్ప అన్నారు. సదాశివపేటలోని ఎంఆర్ఎఫ్ కంపెనీ ఎదుట బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు అగ్రిమెంటు చేయాల్సి ఉన్నప్పటికీ.. ఏడు నెలలుగా మేనేజ్మెంట్ తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. 90 నుండి 95 సంవత్సరం మధ్యలో కంపెనీలో చేరిన కార్మికులకు ఇదే లాస్ట్ అగ్రిమెంట్ కావచ్చన్నారు. 200 కోట్లతో ఏర్పాటు చేసిన కంపెనీ నేడు రెండువేల కోట్లకు పైగా ఎదిగినప్పటికీ.. కార్మికుల పట్ల జాలి చూపడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వెంటనే సదాశివపేటలోని ఎంఆర్ఎఫ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులందరికీ మేనేజ్మెంట్ అగ్రిమెంట్ చేసి మంచి జీవితాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, అశోక్, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జోరు పెంచిన ముప్పారం ప్రకాశం



నవతెలంగాణ-మునిపల్లి

అందోల్ నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పారం ప్రకాశం ఎన్నికల ప్రచార జోరు పెంచారు. పలు గ్రామాల్లో పర్యటిస్తూ అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ.. పార్టీ చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. యువతను తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లోడి గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు బుధవారం బీఎస్పీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. అలాగే బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జోగు ప్రసాద్, మండలాధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ల నేతృత్వంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో జోగు ప్రసాద్, ప్రశాంత్, విజయ్ కుమార్, తంపులూరి రమేష్, నడిమిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పద్మశాలి కమిటీ ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం జరగనున్న పద్మశాలి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బుధవారం ఇంటింటికి కరపత్రంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంగారెడ్డి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పద్మశాలీలకు అవకాశం కల్పించడం గొప్ప విషయమన్నారు. కాబట్టి పద్మశాలి ఐక్యతను చాటి చెప్పి.. చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాగా ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హ్యాండ్లూమ్ చైర్మెన్ చింత ప్రభాకర్ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రభాకర్, డబ్బా నాని, చింత చంద్రశేఖర్, కోటా రవీందర్, గంజి వెంకటేశం, ఎన్నం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌ను గెలిపిస్తే..
సంగారెడ్డి అభివృద్ధి నా బాధ్యత

- మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సంగారెడ్డి

'ఈ అసెంబ్లీ ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. సంగారెడ్డి అభివృద్ధి నా బాధ్యత' అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి పటణంలోని 26వ వార్డులో చింతా ప్రభాకర్ అధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మూడు వందల మంది నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చింత ప్రభాకర్ ఆరోగ్యం బాగాలేనప్పటికీ.. సంగారెడ్డి అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిత్యం పని చేశాడన్నారు. చింతాప్రభాకర్ లాంటి మంచి వ్యక్తికి ఓటును వేసి గెలిపించాలని కోరారు. చింతా ప్రభాకర్‌ను గెలిపిస్తే సంగారెడ్డి అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రవి, మదన రెడ్డి,ఎర్రోళ్ల శ్రీనివాస్, షేక్ షాబీర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావును రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్ దంపతులు బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాటాడుతూ.. రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి మంత్రి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-హవేళీఘనపూర్

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేటప్పుడు నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మెదక్ జిల్లా హవేళీఘనపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతీ సెంటర్లో ప్యాడి క్లినర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్లు జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ట్రాన్స్‌పోర్ట్ లారీల ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈసెంటర్లో 22 వేల కింటాల్స్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వస్తున్నందున రైతులు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కొనుగోలు సెంటర్లో సౌకరాలు ఏర్పాటు చేయాలని.. టోకెన్ పద్ధతి కూడా ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల సమస్యలు తీర్చడానికి పౌరసరఫరాల శాఖా ఆధ్వర్యంలో 24 గంటల అందుబాటులో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశావన్నారు. రైతులు కేవలం లారీల కోసం కంట్రోల్ రూం నెంబర్ 9281103684కు ఫోన్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరికృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అధికార ప్రతిపక్షాలు అభివృద్ధిలో విఫలం

నవతెలంగాణ-జహీరాబాద్

అధికార ప్రతిపక్షాలు స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని విద్యార్థుల రాజకీయ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి నవోదయ సిద్ధు అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ ఉద్యమాలతోనైతే రాష్ట్రం ఏర్పడిందో ఆ అంశాలన్నిటిని పక్కనపెట్టి నేడు కేవలం కొన్ని వర్గాల వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలు కొనసాగడం బాధాకరమన్నారు. అధికార ప్రతిపక్షాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగానే విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అందరు కలసి ఈ పార్టీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం తాను జహీరాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దిలీప్, విజయ్ , ఏవన్, వికాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-మునిపల్లి

తన తల్లిని అసభ్య పదజాలంతో దూషించిన ఓ వ్యక్తిని ఆమె కుమారుడు హతమార్చాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పోల్కంపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పోల్కంపల్లి గ్రామానికి చెందిన ముత్యాల మొగులయ్య (45) అదే గ్రామానికి చెందిన ముత్యాల లలితను అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ విషయాన్ని లలిత తన కుమారుడైన ముత్యాల బాబుకు చెప్పింది. దాంతో అతడు కోపోద్రిక్తుడై తల్లితో కలిసి మొగులయ్యపై దాడి చేశాడు. తీవ్ర గాయాలైన మొగులయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, కొండాపూర్ సీఐ చంద్రయ్య, మునిపల్లి ఎస్ఐ సురేష్, కొండాపూర్ ఎస్ఐ వినయ్ కుమార్‌లు సందర్శించారు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలి



నవతెలంగాణ-జహీరాబాద్

నిమ్జ్ పరిధిలో భూములు కోల్పోయిన అసైన్మెంట్ పట్టాదారులకు అతి తక్కువ నష్టపరిహారాన్ని చెల్లించిన అధికార పార్టీకి.. ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రామచంద్ర అన్నారు. జహీరాబాద్ పట్టణ పరిధిలోని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఝరాసంగం మండలంలోని ఎల్గోయి గ్రామ అసైన్మెంట్ రైతుల సమావేశంలో బి.రాంచందర్ మాట్లాడుతూ.. నిమ్జ్ పరిధిలోని అసైన్మెంట్ రైతులను జీవో నెం.123 ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసి, బెదిరించి వారి సంతకాలు తీసుకొని రైతులకు తెలియకుండానే భూములను కాజేయడానికి కుట్ర చేసిందన్నారు. ఎకరా భూమికి కేవలం రూ.3 లక్షల 25 వేల నుండి రూ.4 లక్షల వరకు చెల్లించి అన్యాయం చేసిందన్నారు. ఎకరానికి రూ.15 లక్షలు ఇచ్చి 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని.. చట్ట ప్రకారంగా సౌకర్యాలన్నీ కల్పించాలని ఎన్నిసార్లు ప్రాధేయపడిన కనికరించలేదన్నారు. అలాంటి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. 2013 భూ సేకరణ చట్టంలోని చాప్టర్ 2, చాప్టర్ 3ను తొలగించడం ద్వారా రైతులకు, ప్రజలకు ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ఈ సవరణకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆమోదించడం ద్వారా ఇద్దరు కలిసి నిమ్జ్ పరిధిలోని రైతులకు అన్యాయం చేశారన్నారు. కాబట్టి రైతులందరూ, వ్యవసాయ కూలీలందరూ బీఆర్ఎస్ బీజేపీలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు శంకర్, యేసయ్య, నర్సింలు, గోపాల్‌రాజు, అంజమ్మ తుల్జమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'ఎలా ఉన్నారు' స్కిట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సెనెస్లోని మానసికశాస్త్ర (సైకాలజీ) విభాగం ఆధ్వర్యంలో 'ఎలా ఉన్నారు' (హౌ ఆర్ యూ!) పేరుతో ఆకర్షణీయమైన స్కిట్ ప్రదర్శించారు. కళలు, ప్రదర్శనల విభాగం సహకారంతో నిర్వహించిన ఈ స్కిట్లో మాటలే లేకుండా భావాలను, భావోద్వేగాలను, మానసిక స్థితి, మెదడును వాటి ప్రభావాలను చూపేలా సాగింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ రమిత్ రమేష్ మార్గదర్శనంలో ప్రతిభావంతులైన ఎం.సాయిస్పందన, ఐశాని, అధ్యా రాకేష్, యామినీ పద్మప్రియ, గ్రీష్మ, పవన్ శశాంక్ కశ్యప్, నిర్మా చౌదరి ఈ అపూర్వ ప్రదర్శనను రూపొందించారు. డివైజ్ థియేటర్ అనేది ఒక సహకార ప్రక్రియ. ఇది సమిష్టి ప్రదర్శనను సృష్టిస్తుంది. భాగస్వామ్య పద్ధతుల ద్వారా సమిష్టి ప్రయోగాలు, కదలికలను మెరుగుపరచడం ద్వారా ఒకదానికొకటి జోడించబడిన అనుభూతిని సృష్టించి, ప్రేక్షకులు వాటికి సొంత అర్థాన్ని అన్వయించు కునేలా చేస్తుంది.ప్రేమ, దుఖం, నష్టం, పెరుగుదల, మార్పును అంగీకరించడం, విభిన్న వ్యక్తులతో శాంతిని పొందడం, ప్రేక్షకులు-కళాకారుల మధ్య సరిహద్దులను చెరిపివేయడమే లక్ష్యంగా 'ఎలా ఉన్నారు' ప్రదర్శన సాగి, కళ అనేది జీవితానికి ప్రతిబింబం అని గుర్తుచేసింది.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ డీఆర్పీ చంద్రశేఖర్,సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గేష్, నందినీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్కిట్‌ను తిలకించి, ప్రదర్శకులను అభినందించారు.